పత్రికాప్రకటన కాకినాడ అక్టోబరు 31,2018.

ప్రభుత్వ శాఖలలో పనిచేసే ఉద్యోగులు వారు చేయవల్సిన పనులకు డబ్బుగాని వస్తురుపేణా లంచం తీసుకోవడం నేరమని, అవినీతి నిరోధానికి ఉద్యోగులు ముందుకు వచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందజేయాలని జాయింట్ కలక్టరు డా.ఎ.మల్లిఖార్జున ఆదేశించారు.

బుధవారం నాడు కాకినాడ కలక్టరేట్ విధాన గౌతమీ సమావేశపు హాలులో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్‌మెంట్ శాఖ చే ఏర్పాటు చేసిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో జాయింట్ కలక్టరు మల్లిఖార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వోగులు తెలిసో, తెలియక తప్పులు చేస్తారని, దానికి పడే శిక్షలు భయకరంగా ఉంటాయన్నారు. రావాల్సిన అలవెన్సు, ఇంక్రిమెంట్లు, ప్రమోషన్స్ ఆగిపోతాయన్నారు. కొన్ని పరిస్థితుల ప్రభావం వల్ల అనుకోకుండా ట్రాప్ అయి అనేక సమస్యలు ఎదుర్కొవల్సి వస్తుందన్నారు. అవినీతికి ముఖ్య కారణం బంధుప్రీతి, పని జాప్యం చేయడం, స్వార్థం, అందరూ గుర్తించాలని తాపత్రయపడడమే నన్నారు. సమాజంలో విలువలు తగ్గిపోతున్నాయని, అవినీతి ప్రేరకంగా మారి పోతున్నారని, ఈ వారోత్సవాల ద్వారా అవినీతి నిర్మూలన అమలు జరగాలని, ఉద్యోగులు సరిచేసుకోచుసుకోవాలన్నారు. ప్రజలు, సహ ఉద్యోగులు వచ్చినప్పుడు సేవాభావంతో సర్వీస్ చేయాలన్నారు. మనచుట్టూ ఉన్న వాతావరంలో ఎన్నికల దగ్గర నుండి ప్రజలు డబ్బు తీసుకొని ఓటు వేయడం వలన ప్రజాస్వామ్యంలో అవినీతి మొదలు అవుతుందన్నారు. ఉద్యోగులు జవాబుదారీతనం, పారదర్శకతో పని చేయాలని అప్పుడే అవినీతి లేని వాతావరణం దేశంలో వస్తాదని ఆయన తెలిపారు. ఉద్యోగులు వారి విధులు బాధ్యతలు, తీసుకోవల్సిన జాగ్రత్తలు తెలుసుకోవాలని వ్యక్తిగతంగా ఆస్తులు కొనాలన్న ఎవరికైనా రాయాలన్నా నియమ నిబంధనలు, ప్రోసీజర్స్ ఖచ్చితంగా తెలుసుకోవాలన్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తు అర్జీ, ఫిర్యాదు ఈ రూల్ ప్రకారం చేయవచ్చు, ఇలా చేయకూడదు అనే వివరణతో పై అధికారులకు వ్రాసి పెట్టాలన్నారు. రెవెన్యూలో భూమికి సంబంధించిన అంశాలు కంప్యూటరైజేషన్ చేయడం జరిగిందని, ఎవరు ఆవివరాలు అడిగిన చూపించడం జరుగుతుందన్నారు. ఉద్యోగులు అవినీతి లేని వ్యక్తులుగా ఉండాలని పూర్తిస్థాయిలో ఎంపవర్ చేసి నప్పుడే అవినీతిని తగ్గించవచ్చని జెసి తెలిపారు. చివరగా అవినీతి నిరోధానికి అందరు ముందుకు రావాలని జెసి ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజిలెన్స్ మరియు ఎన్ ఫోర్స్‌మెంటు శాఖ ఎస్.పి రెడ్డి గంగాధరరావు మాట్లాడుతూ ప్రజల ఆస్తుల పరిరక్షణకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్ధేశ్యంతో ప్రభుత్వం వివిధ శాఖలను ఏర్పాటు చేసిందన్నారు. వివిధ శాఖలలో పని చేసే ఉద్యోగులందరు నిబద్ధత, జవాబుదారీతనం నిజాయితీ, పారదర్శకతో విధులు నిర్వహించవల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ వ్యవస్థలలోని శాఖలలో జరిగే అవినీతిని నిర్మూలించడం కోసం కేంద్ర విజిలెన్స్ కమీషనర్, న్యూఢీల్లి, రాష్ట్రవిజిలెన్స్ కమీషనర్, సచివాలయం, రాష్ట్ర విజిలెన్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంటు శాఖ విజయవాడ, అవినీతి నిరోధశాఖ, విజయవాడ ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త హైదరాబాదు, సమాచార హక్కు చట్టం-2005ను ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వానికి రావాల్సిన పన్నులు ఎగవేత నివారణ ప్రభుత్వ ఆదాయ వనరులు, సామాగ్రి మరియు ఆస్తులు దుర్వినియోగం కాకుండా నివారించుట, ప్రభుత్వ సంపద మరియు సహజ వనరుల నష్టము నివారించుట జరుగుతుందన్నారు. ప్రభుత్వ మరియు ప్రభుత్వేతరసంస్థలలో నష్టములను, వృధాలను, అవినీతిని నివారించుటకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాజమహేంద్రవరం ఎసిబి అడిషనల్ ఎస్.పి షకీలాభాను ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అవినీతి నిరోధంపై ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులకు అవహన కల్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఉద్యోగులు కాంట్రాక్టు రూల్స్, సిసిఏ రూల్స్ తెలుసుకోవాలన్నారు. ఉద్యోగులు ఆ సం.లో వారికి వచ్చిన ఆదాయంతో కొన్న ఆస్తుల వివరాలను ప్రభుత్వానికి నివేదికలో తెలియజేయాలన్నారు. ఎసిబికి వచ్చే ఫిర్యాదు నిజ నిర్దారణ చేసి రియాక్ట్ అవుతుందని ఆమె చెప్పారు. రాజమహేంద్రవరం ఎసిబి డిఎస్‌పి సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ 2015లో 7కేసులు 2016లో 9 కేసులు, 2017 సం.లో 30కేసులు, 2018లో 10కేసులు వచ్చాయని, ప్రతి సం.ట్రాప్ కేసులు పెరుగుతున్నాయన్నారు. లంచం తీసుకోవడమే కాదు, ఇవ్వడం నేరమని ఉద్యోగులు డబ్బులు అడిగితే ఇవ్వకుండా ఫిర్యాదు చేయాలన్నారు. ఆర్‌టిఐ-2005 చట్టం ప్రకారం అర్జీదారు కోరిన సమాచారం ఇవ్వాలన్నారు.

ఈ కార్యక్రమంలో చివరగావిజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి మోహన్ రెడ్డి వందన సమర్పణ చేసారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ పి.ప్రసాదరావు, వివిధశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)